తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
8 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీల ద్వంద్వ వైఖరిని విడనాడాలి

- ఆమ్ ఆద్మీ పార్టీ నేత సయ్యద్ హైదర్



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 07(జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్, బీజేపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని విడనాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో అయన మాట్లాడుతూ కేవలం ఎన్నికల లబ్ధి కోసమే ఈ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ అంశాన్ని లేవనెత్తగానే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడావుడిగా ఢిల్లీ వెళ్లి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం కేవలం రాజకీయ డ్రామాలో భాగమేనని సయ్యద్ హైదర్ విమర్శించారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి స్పెషల్ ట్రైన్‌లో, పార్లమెంట్ బయట ఫోటోలు దిగడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, కానీ బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్లు చెప్పుకుంటున్న ఆయనకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఒక్క ఫోటో కూడా లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆయన అన్నారు.పార్లమెంట్‌లో కాంగ్రెస్‌కు 99 మంది ఎంపీలు ఉన్నప్పటికీ, ఈ అంశంపై ఒక్కరు కూడా చర్చకు డిమాండ్ చేయకపోవడం కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తుందని ఆయన ఎత్తిచూపారు. ఈ విషయంలో అధికార బీజేపీ మౌనం వహించడం, ప్రధాని మోడీ రేవంత్ రెడ్డిని కలవడానికి నిరాకరించడం, ఇది కూడా ఒక రాజకీయ కుట్రలో భాగమేనని సయ్యద్ హైదర్ ఆరోపించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7(జనంసాక్షి) :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి సమీక్షించారు.

వార్త మెయిన్ 7లో

# పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్య సేవలు

- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 7 (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకొని, కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.

వార్త మెయిన్ 7లో

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన భైంసా సబ్ కలెక్టర్

**నిర్మల్ రూరల్,ఆగస్టు 7(జనం సాక్షి) :** భైంసా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్చన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.



# నిర్మల్ పోలీసింగ్‌లో మహిళా మైలురాయి

- బ్లూకోర్టు, డయల్ 100కు సత్వర ప్రతిస్పందన



**నిర్మల్ టౌన్, ఆగస్టు 06 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల నాయకత్వంలో ప్రతీ బుధవారం నారీశక్తి కార్యక్రమం ప్రభావవంతంగా కొనసాగుతోంది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం నారిశక్తి కార్యక్రమంలో భాగంగా, మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు.

వార్త మెయిన్ 7లో

## సరస్వతి కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 07, (జనంసాక్షి):** శ్రీరాంసాగర్ ప్రా జెక్ట్ సరస్వతి కాలువ ద్వారా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగువకు నీటిని విడుదల చేశారు. 800 క్యూ సెక్కుల నీటిని దిగువకు విడు దల చేసిన ట్లు తెలిపారు. సరస్వతి కెనాల్ పరివాహక ప్రాంత రైతులు నీటిని సద్విని యోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్ర కరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్,మండల అధ్య క్షులు మార గంగారెడ్డి, చిన్నయ్య, నాయకులు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, అడ్వాల రమేష్, రాజేశ్వర్, ముత్యం రెడ్డి, రమేష్ రెడ్డి, నర్సా రెడ్డి, గోవ ర్ధన్ రెడ్డి, జీవన్ రెడ్డి, నవీన్, నరేష్, సాయన్న, సంతోష్, గంగా ెండ్డి, గంగయ్య, నాగయ్య, ఉదయ్, సాయినాథ్, నర్సయ్య, గణేష్, నాగరాజ్, భూమేష్,ఇరిగేషన్ ఈఈ అనిల్, డిఈ నరేష్, ఏఈ తో పాటు పాల్గొన్నారు.

## చేయుత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు

**తొర్రూరు, ఆగస్టు 7 (జనంసాక్షి) :** తొర్రూరు మండల కేంద్రంలోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ పరిధిలో ఆర్గానిక్ అగ్రికల్చర్ పని చేయడానికి మండలాల వారీగా మండల కోఆర్డినేటర్స్ కావలెను వీటికి ఏదైనా డిగ్రీ, పీజీ, బీఎస్సీ అగ్రికల్చర్, పూర్తి చేసిన వారు. అర్హులు అని ఈనెల 11-8-2025 ,సోమవారం రోజున ఉదయం11 గంటలకు తొర్రూరులో అభ్యర్థులకు ఇంటర్వ్యూ ఉంటుందని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సంస్థ కార్యదర్శి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తివివరాలకు 9912478200 ఈ ఫోన్ నెంబర్‌కు సంపాదించ గలరని కోరారు.

## లైబ్రరీకి అదనపు రీడింగ్ గదులు కేటాయింపు



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 07(జనంసాక్షి):** నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.లక్ష్మణ్ నాయక్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా లైబ్రరీకి అదనంగా లైబ్రరీ రీడింగ్ రూమ్ లను విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రీడింగ్ రూములో ప్రతిరోజు తెలుగు ఇంగ్లీష్ దినపత్రికలతోపాటు కొన్ని మ్యాగజిన్స్, కాంపిటేటివ్ పుస్తకాలను ఉంచడం జరుగుతుందని కావున విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ సౌకర్యాలను వినియోగించుకోని ఉన్నత స్థానాలకు చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ , లైబ్రరియన్ డాక్టర్ డి రాజ శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీని వాసులు , ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ మరియు అధ్యా పకులు డాక్టర్ మసూద్ అహ్మద్ ,డాక్టర్ విసాం బశివరావు, బి శ్రీనివాస్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీం షా, యం. సుమన్, డాక్టర్ పి యుగేం దర్, యంవీరు, డాక్టర్ కే సుమలత, యం సం తోష్ కుమార్, డాక్టర్ పి , శ్రీనివాస్, జె రవితేజ , ఓ ఉదయ్ కుమార్, యన్ నరేష్, కె సూసేన , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగష్టు 13న చలో హైదరాబాద్

- వృద్ధులు,వితంతువులు, వికలాంగుల పెన్షన్ పెంపుకై



**మల్హర్,ఆగష్టు 07(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహర్రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు పెన్షన్ పెంచాలి. అలాగే కండరాల క్షీణిత బాధితులకు పదిహేను వేలు పెన్షన్ పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్ జిల్లా ఇంచార్జి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ సమీక్ష సమావేశానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం శంకరన్న. ఎమ్మార్పిఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ, కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి, మాదిగ తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు ఖమ్మం పల్లి మంథని మధుకర్,గడ్డం లక్ష్మయ్య, సందీప్ మాదిగ, కన్నవేణ లక్ష్మణ్ రాజయ్య రాజేందర్, బొంతల కుమార్, శరత్, ఇందారపు సుమన్, కేసారపు వంశీ, విజయకుమార్,కుసుమ రవి, కందికొండ నరసయ్య,మంతెన సమ్మయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు అధిక పోషకాలు

- ఘనంగా తల్లిపాల వారోత్సవాలు
- తల్లిపాల విశిష్టతను తెలిపిన ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కె.శిరీష



**ములుగు ప్రతినిధి, ఆగస్టు06(జనంసాక్షి):** బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని మల్లంపల్లి మండలం మల్లంపల్లి సర్కిల్ లో తల్లిపాల వారోత్సవాలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కె శిరీష ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా తల్లులు గర్భిణీలకు కౌన్సిలింగ్ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. పుట్టిన వెంటనే గంటలోపు మురుపాలు పట్టాలని చెప్పడం జరిగింది. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. పిల్లలకు తల్లి పాలిచ్చే విధానం చూపించడం జరిగింది. ప్రతి పిల్లవాడికి రెండు గంటలకు ఒకసారి పాలు పట్టాలని , ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు కాకుండా బిడ్డకు ఏమీ తాగించరాదు, తినిపించరాదు. తల్లిపాలు మొదటి ఆరు నెలలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారము బిడ్డకు సరిపోను ప్రోటీన్లు విటమిన్స్ క్యాల్షియం నీరు మొదలైనవి పోషకాలు ,రోగనిరోధక శక్తి అందులో లభిస్తుంది. రోజుకు 8 నుండి పది సార్లు తల్లిపాలు బిడ్డకు పట్టాలి. తక్కువ బరువున్న బిడ్డకు ప్రతి రెండు గంటలకు తల్లిపాలు పట్టాలి. ఒక్క రొమ్ము పూర్తిగా త్రాగాక రెండో రొమ్ము పట్టాలి. ముందు వచ్చే పాలు పల్చగా తక్కువ పోషకాలతో ఉంటాయి, తర్వాత పాలు చిక్కగా ఉండి ఎక్కువ పోషకాలతో ఉంటాయి. పాలు త్రాగేపుడు గుట్కా వేస్తుంది గమనించాలి, బిడ్డ ఆకలి సౌలభ్యాలను అవసరాన్ని గుర్తించి పాలు త్రాగించాలి. తల్లిపాలు చీకలేని బిడ్డ ,తక్కువ బరువుతో ఉన్న వారికి రొమ్ము పాలు గిన్నెలోకి పిండి చెంచాలో తాగించాలి. తాగిన తరువాత భుజం పైన వేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీఓ హనమంతరావు, ములుగు ప్రాజెక్ట్ సూపర్వైజర్‌లు కమరున్నీసా బేగం, సరస్వతి, రమాదేవి, అనంతలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# అనుమతి లేని ఆసుపత్రుల సీజ్

- శాఖాపరమైన చర్యలు తప్పవు
- జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్

**ఖానాపూర్ ఆగస్టు 07 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలో అనుమతి లేకుండా చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులను సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గురువారం సాధారణ తనిఖీలలో భాగంగా ఆసుపత్రులను తనిఖీ చేసిన సందర్భంగా వారి గుట్టు రట్టైనట్లు ఆయన వివరించారు. గత సంవత్సర కాలంగా సూర్యా పేరుతో నడుపుతున్న ఆసుపత్రిలో అన్ని హంగులు ఏర్పాటు చేశారని, ప్రత్యేక యంత్రాలతో పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. వైద్యుడి పేరు కూడా లేకుండా ఆసుపత్రి నిర్వహించడమే కాకుండా ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నట్లు కనీసం జిల్లా వైద్య కార్యాలయంలో దరఖాస్తు కూడా చేసుకోకపోవడం చట్ట వ్యతిరేక చర్యగా భావించినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రైవేటు క్లినిక్ గీతా పేరుతో నిర్వహిస్తున్న ప్రైవేటు




ఆర్ఎంపి ఆసుపత్రిలో ఇంజక్షన్లు ఇస్తున్నారని గమనించి సీట్ చేశామని అన్నారు. ఈ రెండు ఆసుపత్రుల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి స్పష్టం చేశారు. భవిష్యత్తు కాలంలో ఎవరైనా వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ తో పాటు జిల్లా నోడల్ అధికారిని డాక్టర్ సౌమ్య, సిబ్బంది ఉన్నారు.



## కళాశాలలో ముందస్తు రాఖీ సంబరాలు

**భైంసా, ఆగస్టు 07,(జనంసాక్షి):** భైంసా పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ముందస్తు రాఖీ సంబరాలు జరుపుకున్నారు. నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి రక్ష అంటూ బాలికలు బాలురులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థుకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని,అధ్యాపకు భూషణ్ పాండే బాలానందు సందీప్ కులకర్ణి హరి ప్రసాద్ రజనీకాంత్ లావణ్య చందన సంగీత చరణ్‌లు పాల్గొన్నారు.

## పాలీసెట్ స్పాట్ అడ్మిషన్స్ పూర్తి



**నస్పూర్(జనంసాక్షి):** నస్పూర్ పట్టణంలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ స్పాట్ అడ్మిషన్స్ అన్ని విభాగాలలో సీట్లు పూర్తి భర్తీ అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు జీఎం సివిల్ ఒక ప్రకటనలో తెలిపారు.కౌన్సిలింగ్ లో సీట్ పొందిన విద్యార్థులకు అలాట్మెంట్ లెటర్స్ అందజేయడం జరగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏ రాజేశ్వర్ అబ్జర్వర్ ఏ సురేష్ ,వివిధ విభాగాధిపతులు నరసింహ స్వామి మైనింగ్, ఎస్ నారాయణమూర్తి, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్,జి రవీందర్ కంప్యూటర్,జి దామోదర్ మెకానికల్,శ్యామల సివిల్ సుమన్, టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

## ఈనెల చివరి వరకు పాఠశాల వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటియుసి



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 07(జనంసాక్షి):** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల కార్యక్రమంలో రెండవ రోజు కలెక్టర్ కార్యాలయం, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాల వద్ద ధర్నా నిర్వ హించి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహెంధర్ జీకి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ కి వినతిపత్రాలు అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలలో మధ్యాహ్న భోజన వంట కార్మికులకు 2023 నుండి 9నెలల అల్పాహారం బిల్లులు వేతనాలు రావడం లేదు అన్నారు అలాగే వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, గ్యాస్ సిలిండర్ల విషయం,9,10, తరగతులకు కోడిగుడ్ల కు బిల్లులు రావడం లేదు అన్నారు. అలాగే వేతనాలు పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు. కోడిగుడ్ల ధరలు, నిత్యావసర సరుకుల ధరలు మార్కెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా లేనందున, ప్రభుత్వమే సరఫరా చేయాలని అలాగే గ్యాస్ భారాన్ని కూడా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని ఇప్పటికే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగినది అన్నారు. అయినా పరిష్కారం కానందున 6,7, తేదీలలో ఎంఈఓ, కలెక్టర్ కార్యాలయ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని లేని ఎడల వచ్చే నెల 1వ, తేదీ నుండి నిరవధిక సమ్మె చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, సహాయ కార్యదర్శి గడ్డం భారతి, కమలక్క, రాధక్క, కుమారి, పాపమ్మ, మహేశ్వరి, మున్నీ, సమ్మక్క తులసి, షఫియా, లాలమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలకం

- **రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమిరెడ్డి**

**గణపురం, ఆగస్టు07(జనంసాక్షి):** ప్రాథమిక విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలకమని అక్షరాస్యత సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి అన్నారు మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాల లో ఉల్లాస్ జిల్లా స్థాయి ఒక రోజు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ కార్యక్రమం కోర్స్ డైరెక్టర్ సి ఎం ఓ సామల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రఓపెన్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం సోమి రెడ్డి మాట్లాడుతూ వయోజనులకు అన్ని రంగాలలో అవసరాలను అభిరుచులను సంతృప్తి పరచేలా వయోజన విద్య ఉపయోగ పడాలని బాల్యంలో పొందలేక పోయిన ప్రాథమిక విద్యకు ప్రత్యామ్నాయంగా అందించేదే వయోజన విద్య అని కేంద్ర ప్రభుత్వం నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఈ ప్రోగ్రాం రూపు దిద్దు కుందని శిక్షణ లో నేర్చుకున్న అంశాలని మండల స్థాయిలో ఉన్న మహిళా సంఘాలకు వారిద్వారా చదువు రాని వారికి చదువు నేర్పించాలని తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజ లో నిలపాలని అన్నారు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ మాట్లాడుతూ మన రాష్ట్ర భాషా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా వుల్లాస్ భోధనాభ్యాసన సామాగ్రి రూపొందించారని చదువు నేర్చుకున్న



వారికి సర్టిఫికెట్ ఇచ్చి ఉన్నత చదువులు కొనసాగేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తానని అన్నారు అనంతరం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కి చెందిన అడ్మిషన్స్ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సమావేశం లో వయోజన విద్య లైజనింగ్ అధికారి వేణుగోపాల్ చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ జిల్లా రిసోర్స్ పర్సన్స్ అనిల్ కుమార్ చిట్టి రెడ్డి కిషన్ రెడ్డి ఆయా మండలాల రిసోర్స్ పర్సన్స్ కుసునపు కిరణ్ కుమార్ కామిడి సతీష్ రెడ్డి కొండ పర్తి హరి ప్రసాద్ అర్జున్ పెండెం మధుసూదన్ తిరుపతి కుమార్ స్వామి రామ్ ధన్ ప్రతాప్ కిరణ్ కుమార్ రాజేందర్ భీమన్న ఆనంద్ హిమ బిందులు పాల్గొన్నారు.

# గీతకార్మికుల సమస్యలపై కదం తొక్కిన గౌడన్నలు

- **ఏజెన్సీలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి**
- **ఎన్నికల్లో గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి**
- **గీత కార్మికులందరికీ సేఫ్టీ మొకులు అందించాలి**

**మంగపేట ఆగస్ట్ 07(జనంసాక్షి):** ఏజెన్సీ ప్రాంతంలో రద్దుపరిచిన కల్లుగీత సొసైటీలను మళ్ళీ వెంటనే పునరుద్ధరణ చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండలశాఖ అధ్యక్షుడు రావుల శ్రీను గౌడ్, లోడే శ్రీనివాస్ గౌడ్ లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులస్తుల సమస్యలపై గళం ఎత్తుతూ రాష్ట్రవ్యాప్తంగా గౌడన్నల ఐక్యతతో ప్రతి గ్రామ గ్రామాన కల్లుగీత పోరుకేక అనే సామాజిక చైతన్య యాత్రలో భాగంగా గురువారం మండలంలోని కమలాపురం నుండి మంగపేట వరకు బైక్ ర్యాలీనీ కల్లుగీత కార్మిక సంఘం మండలశాఖ అధ్యక్షుడు రావుల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ లు హాజరయ్యారు. ముందుగా కమలాపురం ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కమలాపురంలోని అంబేద్కర్ విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించగా గౌడ పెద్దమనిషి బండ పల్లి నరసయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం భారీ ర్యాలీగా మంగపేట మండల కేంద్రానికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏళ్ల నుండి ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇక్కడే తరతరాల నుండి జీవిస్తున్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో గౌడులకు న్యాయం జరగడంలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఏజెన్సీ ప్రాంతంలో గీత




కార్మికులకు సొసైటీ ఉండేదని కానీ 2001 లో ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో సొసైటీలను రద్దు చేయడం జరిగిందని అలాంటి సొసైటీలను మళ్లీ పునరుద్ధరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌడన్నల సమస్యలను తొలగిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు సమయం కావస్తున్నా కల్లుగీత సంక్షేమంపై కనీసం సమీక్ష కూడా జరగకపోవడం దుర్మార్గపు చర్య అని వారు వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌడన్నల సమస్యలపై తక్షణమే స్పందించి గౌడ్ననలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గీత కార్మికుడికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందరికీ ఇవ్వాలని అలాగే వృత్తి పెన్షన్ సైట్ ఓపెన్ చేసి ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అని సంబంధం లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని వారన్నారు. అలాగే ఏజెన్సీలో వృత్తినే నమ్ముకొని బ్రతుకుతున్న గౌడన్నలకు సేఫ్టీ మొకులను తక్షణమే జారీచేయాలని కోరారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రంలోని గౌడన్నలు అందరం కలిసి అసెంబ్లీనీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల గౌడకులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాజ రక్షకులకు రాఖీ కట్టిన ఎథిక్ అకాడమీ విద్యార్థులు

**మంచిర్యాల ప్రతినిధి , ఆగస్టు 7 (జనంసాక్షి):** సోదరుడు తన సోదరీమణిని రక్షిస్తానని హామీ ఇచ్చే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగను, గురువారం నాడు మంచిర్యాల జిల్లా జన్మభూమి నగర్ లోని ఎథిక్ అకాడమీ విద్యార్థులు సమాజ రక్షకులైన పోలీసు అధికారులకు అంకితం చేశారు."మమ్మల్ని కాపాడుతున్న వారిని గుర్తు చేసుకునే రోజుగా ఉండాలి రాఖీ" అనే ఉద్దేశంతో, విద్యార్థులు స్థానిక పోలీస్ అధికారులకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని, గౌరవాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అందరూ ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ చరణ్ రెడ్డి మాట్లాడుతూ...రాఖీ అనేది కేవలం కుటుంబం వరకే పరిమితం కాకుండా, సమాజాన్ని రక్షించే ప్రతి ఒక్కరికీ ఈ పండుగలో ప్రాధాన్యత ఉండాలి. మన పిల్లలు తమ చేతులతో తయారుచేసిన రాఖీలతో పోలీస్ అధికారులకు కట్టి ఇచ్చిన గౌరవం, ప్రేమ చాలా అర్థవంతమైనదిగా మారిందని తెలిపారు.విద్యార్థులు కలిసి తయారుచేసిన ఒక పెద్ద విశాల రాఖీని మంచిర్యాల పోలీస్ స్టేషన్‌కు బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ మజారుద్దిన్ మాట్లాడుతూ..మేము మా విధుల్లో నిత్యం తలమునకలై బిజీగా ఉంటాం. కానీ ఇలాంటి చిన్నారుల చేత అటు ప్రేమతో, ఇటు గౌరవంతో వచ్చిన ఈ రాఖీ వేడుక మాకు చాలా గొప్ప అనుభూతిని ఇచ్చింది.



ఈ తరహా సంఘటనలు మాకు మరింత ఉత్తేజాన్నిస్తాయి తెలిపారు.అలాగే, ఈ కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ దివాకర్ కూడా హాజరై, విద్యార్థులతో కలిసి ఈ వేడుకలో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు, అలాగే జన్మభూమి నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 7(జనంసాక్షి):** ఈ నెల 11న సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెన్నారావుపేట తహసిల్దార్ అబిద్ అలీ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల విద్యాశాఖ అధికారిని సరళలు అన్నారు. గురువారం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన మండల టాస్క్ ఫోర్స్ బృందం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండా జోల్ 400 మిల్లి గ్రాముల మందు బిళ్ళను పిల్లలకు నమిలి మింగించాలని సూచిం చారు. 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు ఒక మాత్ర మింగిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, సిహెచ్ఓ భద్రయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోసపూరితమైన రాజకీయాలలో ముస్లింలను లాగడం తగదు

- **అహ్మద్ ఖాన్**



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 07(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నా విషయంలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడం చేతకాక కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ముస్లింలను టార్గెట్ చేసి మాట్లాడడం మంచి పద్ధతి కాదనీ ముస్లిం జెఏసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ధర్నా చేస్తుందనడం కేంద్ర మంత్రులకు తగదనీ, బిజెపి పార్టీకి ముస్లింలను తలుచుకొనిదే పూట గడవని పరిస్థితి లేదని అని అన్నారు. ఇప్పు డు రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కాక, మూడు శాతం మాత్రమే ఇస్తుందనీ అది కూడా ముస్లిం మతంలోని అత్యంత వెనుకబడిన 14 రకాల వర్గాల వారికనీ ఈ విషయం బిజెపి పార్టీ నాయకులు తెలియదా అని,ఎదుటి పార్టీని విమర్శించడానికి ఎలాంటి అంశం దొరకనప్పుడు కేవలం ముస్లింల అంశం లేవనెత్తి ముస్లింలను టార్గెట్ చేయడం బిజెపి నాయకులకు అలవాటే అని అన్నారు. ఇలా బాధ్యత రాహిత్యంగా ముస్లింలను బద్నాం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నాలుగైదు కులాలు తప్పించి, బీసీ కులాలలో అత్యంత దయనీయంగా ఇప్పటికి చాలా కులాలు ఉన్నాయి. ఈ 42 శాతం రిజర్వేషన్ల ద్వారా వారికి కొంతలో కొంత మేలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే ,42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలనీ, బీసీలకు న్యాయం చేయలనీ డిమాండ్ చేశారు.

# చీకటి దందాలు, హవాలా బాగోతాలు త్వరలో బయటపెడతాం

- **గుడి వంశిధర్ రెడ్డివి నీచ రాజకీయాలు**



**లింగాలఘణపురం,ఆగస్టు07(జనంసాక్షి):** మీకు రాజకీయ జీవితాన్నిచ్చి జెడ్పిటిసిగా గెలిపించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య పైన విమర్శలు చేసే స్థాయినిది కాదని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి కి రాజకీయ బిక్ష పెట్టి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య అక్కున చేర్చుకుంటే నీచపు రాజకీయాలు చేస్తూ, విమర్శలు చేస్తున్నాడు అని అన్నారు. ఐటీ కంపెనీలు ఉన్నాయని యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని, ప్రగల్బాలు పలికి యువతను తప్పుదారి పట్టించారన్నారు. నీ చీకటి దందాలు హవాలా బాగోతాలు త్వరలో బయటపెడతామన్నారు. రాజయ్యను మోసం చేసినట్టే ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కూడా మోసం చేస్తాడని ఇలాంటి వాడిని జిల్లాలో అడుగుపెట్టకుండా తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏదునూరి వీరయ్య, గండి యాదగిరి, దయ్యాల గణేష్, సుధీర్ కుమార్, సోమిరెడ్డి, రేగు శ్రీశైలం,చెరుకు కార్తీక్, వెంకటేష్, చంద్రశేఖర్,చౌదర్పల్లి శేఖర్ పాల్గొన్నారు.

## ముల్కనూర్ టీచర్‌కు జాతీయ గుర్తింపు
### బెస్ట్ ప్రాక్టీస్ టీచర్‌గా వడల ఆచరిత



**భీమదేవరపల్లి:ఆగస్టు07(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీ మ్యాథమెటిక్స్ టీచర్ వడల ఆచరిత తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారు. నూతన జాతీయ విద్యా విధానం – 2020 లో భాగంగా దేశవ్యాప్తంగా ఉత్తమ విద్యా విధానాలను అవలంబిస్తున్న ఉపాధ్యాయుల్లో ఒకరిగా ఎంపికై, ఆచరిత జాతీయ స్థాయిలో జరిగిన ప్రత్యేక శిక్షణలో పాల్గొన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ నగరంలో ఉన్న సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ కేంద్రంలో నిర్వహించిన 21 రోజుల శిక్షణా శిబిరంలో ఆమె విద్యా నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకున్నారు. ఈ శిక్షణలో దేశవ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ టీచర్లు పాల్గొనగా, విద్యార్థులలో జ్ఞానోపేతమైన అభివృద్ధికి అనుగుణంగా ఆచరణలో అమలు చేయవలసిన పద్ధతులపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ముల్కనూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో వడల ఆచరితను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ వీరేశం, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, పాఠశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ రెహమాన్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొని అభినందనలు తెలిపారు.ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడు తూ,ఆచరిత మా పాఠశాలలో పనిచేస్తుండటం గర్వంగా ఉందని, ఆమె చేసిన కృషికి ఫలితంగా ఈ స్థాయిలో గుర్తింపు రావడం ఆనందం గా ఉంది" అన్నారు.

## ముల్కనూరు ఆదర్శ
### పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫ్రెషర్స్‌డే వేడుకలు



**భీమదేవరపల్లి:ఆగస్టు07(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం ముల్కనూరు ఆదర్శ పాఠశాలలో గురువారం రోజున ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన జీవితాన్ని అలవర్చుకుని,కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరా లను అధిరోహించ గలరని సూచించారు.విద్యతో పాటు నైతిక విలువలను కూడా పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని,వాటిని సాధించడానికి కృషి చేయాలని,ఈ క్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా పంచాయతీ కార్యదర్శి పూర్ణచం దర్,పాఠశాల మాజీ చైర్మన్ మాడుగుల రాజకుమార్ హాజరయ్యారు. వీరు కూడా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తుకు మార్గదర్శనం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లు, నృత్యాలు, పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. నూతన విద్యార్థులను సీనియర్లు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముజీబు రెహమాన్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులు ఈ కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## అభాగ్యులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి, ఆగస్టు 07(జనంసాక్షి):** అభాగ్యులకు, నిరుపేదలకు అండగా మండల కేంద్రంలోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలందిస్తుంది, పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన నారబోయిన యాదగిరి అనారోగ్యంతో మరణించగా, బాధిత కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ య తిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జిడి హరీష్ లు పరామర్శించి ,25 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులను అందించారు,ఈ కార్యక్రమానికి సహకరించిన కామెల్ క్యూ సాఫ్ట్‌వేర్ కంపెనీ కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఒగ్గె కుమారస్వామి, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అమర్ సింగ్







**మంగపేట ఆగస్ట్ 07 (జనంసాక్షి):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, ఇతరత్రా విష జ్వరాలకు కారణమయ్యేటువంటి దోమలు పుట్టకుండా, దోమలు కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డైరెక్టర్ హైదరాబాద్ కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ అమర్ సింగ్ తెలిపారు. గురువారం మండలంలోని మంగపేట, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా గ్రామాల్లో దోమల నియంత్రణలో ముందస్తు చర్యలపై గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేసి ప్రజలను దోమల నియంత్రణలో భాగస్వాములు చేయాలని వారిని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దోమల పట్ల కలిగే మలేరియా డెంగ్యూ వ్యాధులకు చికిత్స ఇచ్చే మందులు అందుబాటులో ఉన్నాయని జ్వరము వచ్చిన ప్రతి వ్యక్తి కాలయాపన చేయకుండా అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అలాగే గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటింటినీ సందర్శించి నీటిలో దోమల లార్వా లను గుర్తించి నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. అలాగే ప్రతి గ్రామంలో వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా కీటక జనిత నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ స్వప్నిత, డాక్టర్ యమున, స్టేట్ కన్సల్టెంట్ సైదులు, డెమో దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పూర్ణ సంపత్ రావు, ప్రసాద్ మంగపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కలను తొలగించి, దోమల నివారణకు తోడ్పడాలి

- గ్రామాలలో పాడుబడ్డ బావులను గుర్తించి,వాటిని మట్టితో పుడ్చేయాలి
- నులి పురుగుల నివారణపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం
- అయోధ్యపురం వైద్యాధికారి డాక్టర్ బి.యమున



**గూడూరు,ఆగస్టు 07(జనంసాక్షి):** గ్రామాలలో పిచ్చి మొక్కలను తొలగించి దోమల నియంత్రనకు తోడ్పడాలని అయోధ్యపురం వైద్యాధికారి డాక్టర్ బి.యమున అన్నారు.గురువారం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు అధ్యక్షతన జాతీయ నులి పురుగు ల నివారణ కార్యక్రమంపై మండలంలోని అధికారులతో లెవల్ లైన్, టాస్క్ ఫోర్స్, అధికారులతో వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా అయోధ్య పురం వైద్యాధికారి డాక్టర్ బి.యమున మాట్లాడుతూ ఈనెల 11న, జరిగే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో అందరూ కలిసి సమర్థవంతముగా పనిచేసి అర్హులైన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేసే విధముగా చూడాలని,తప్పిపోయిన పిల్లలను గుర్తించి మాప్ అప్ డే ఈనెల 18న,అల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో మురికి కాలువలల్లో నీటిని నిలువ లేకుండా చూసుకొని,దోమల నియంత్రణకు పాటుపడాలని సూచించారు .ప్రతి గ్రామంలో ఉన్న పాడుబడ్డ బావులను గుర్తించి,వాటిని మట్టితో పుడ్చే విధంగా చూడాలన్నారు. అలాగే అన్ని గ్రామములో ఉన్నటువంటి ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరిషన్ చేయాలని,వర్షాకాలంలో ప్రణాళిక బద్ధంగా నిర్వహం చే వైద్య శిబిరాలను అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొనాలని చెప్పారు.అలాగే ప్రతి గ్రామాలలో ఇంటి పరిసరాలు,గ్రామంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణకు తోడ్పడాలని అన్నారు. అదేవిధంగా టిబి అభియాన్ ముక్త భారత్ ప్రోగ్రాం గురించి మన మండలంలో నేటి నుండి గ్రామాల వారీగా క్యాంపు లు నిర్వహించి టిబి రహిత భారతదేశంగా చేయాలని చేయాలన్నారు.ఈ వర్షాకాలం లో ప్రజలందరూ వేడి చేసి చల్లారిన నీటిని వడపోసి తాగాలని సూచించారు.ఈ టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఎంఈఓ రవికుమార్,తీగలవేణి విద్యాధికారి డాక్టర్ రాంబాబు, ఎంపీఓ సత్యనారాయణ, సూపర్వైజర్,స్టాఫ్ పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఐటీ రద్దు

- నూతన గనులను ప్రారంభించాలని గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన
- ఐఎన్‌టియుసి శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు







**మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 7 (జనంసాక్షి):** సింగరేణి కార్మికుల యొక్క దీర్ఘకాలిక సమస్యలైన ఇన్కమ్ టాక్స్ మినహాయింపు, పాత గనులు మూతపడుతున్న నేపథ్యం లో కొత్త గనులను ప్రారంభించాలని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు పేర్కొన్నారు.ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ మినిమం వేజస్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యులు బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్రావు అధ్యర్యంలో శ్రీరాంపూర్ లోని అన్ని గనులు , డిపార్ట్‌మెంట్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్ర మం చేపట్టారు .ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ.... సింగరేణిలో జులై 31న జరిగిన మెడికల్ బోర్డు వల్ల చాలామంది కార్మికులకు అన్యాయం జరిగింద ని దానిని రద్దుచేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన కార్మికులకు సర్ఫేస్లో సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సొంతింటి కలలు సహకారం చేయాలని పేర్కొన్నారు. శిథిలా వస్థకు చేరిన క్వార్టర్ల స్థానంలో కొత్తవి నిర్మించాలని డిమాండ్ చేశారు ఇలా 15 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గని మేనేజర్‌కు అందజేశారు.ఈ కార్యక్ర మంలో నాయకులు కలవేన శ్యామ్, భీమ్‌రవి, బ్రహ్మ చారీ,మహేష్ రాజ్ మోహన్ ,వెంకటేశ్వర్లు ,రమేష్ , రాయ స్వామి ,సతీష్ రాజలింగు హనుమాన్ రాజా నారాయణ, బాపు, నరసింహం ఏరియా వర్క్ షాప్ శ్రీరాంపూర్ ఫిట్ కమిటీ సభ్యులు, యువనాయకులు, మహిళ సోదరీమణులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 7(జనంసాక్షి):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము గురించి డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము ఆగస్ట్ 11 మరియు మాప్ అప్ (తిరిగి) ఆగస్ట్18 ,2025న నిర్వహించనున్నట్లు తెలిపినారు. దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినది. జిల్లాలో 1328 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 96214 బాలురు 99954 బాలికలు , మొత్తం 196168 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు.వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరినారు. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరినారు.పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు ,సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరినారు.జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినది దానికి అనుగుణంగా ప్రతి నులిపురుగుల పంపిణీ కేంద్రాలకు సంబంధించిన మెడిసిన్స్, ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినదని దానికి అనుగుణంగా కార్యక్రమమును నిర్వహిస్తామని తెలిపినారు. ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు ఒకవేళ సమస్యలు వచ్చినా కూడా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు , డాక్టర్ రవీందర్, డాక్టర్ అర్చన , డాక్టర్ విజయకుమార్, మొదలగువారు పాల్గొన్నారు.

## వికలాంగుల సింహగర్జనకు తరలిరండి



**కాటారం ఆగస్టు 7 (జనంసాక్షి):** మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ వికలాంగుల సింహగర్జనలను విజయవంతం చేయాలని గురువారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ దుమ్మ వెంకటేశ్వర (చిన్నా) మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వృద్ధులకు, వితంతులకు, గీత కార్మికులకు,బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని, ముఖ్యంగా వికలాంగులకు రూ 6000, తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15000 రూపాయల పింఛన్లు ఇవ్వాలని దాదాపు వికలాంగులకు సంబంధించి ప్రధానమైన 25 డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13 న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహాగర్జన సదస్సును మండలంలో ఉన్న వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, పిలుపునిచ్చారు. వికలాంగుల భూపాల్ పల్లి జిల్లా ఉప అధ్యక్షులు దుర్గం శంకరన్న గంగారం గ్రామ కమిటీ వికలాంగుల అధ్యక్షులు మంతెన రాజశేఖర్ సత్యం లావణ్య సతీష్ కొలువురు సంతోష్ సమ్మక్క ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీపీ చల్ల సుధీర్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 07 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలో లాల్ కొమరమ్మ కొద్దిరోజుల క్రితం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 5 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, కుసుమ రమేష్,ఉమ్మగొని రాజు, సిద్దుల సుదర్శన్, అక్కనపెల్లి వెంకట య్యా , నారబోయిన శ్రీనివాస్, గోషికొండ లింగయ్య,గోషికొండ శేఖర్, శ్రీరాముల సురేష్, నారబోయిన వెంకటరాజు,పాలకుర్తి నాగరాజు, తాటికొండ సంపత్, బలిజ రాజు, దామెర శ్రీను, బొల్లం నాగరాజు, మేకలపులి రవి , కాసర్ల తిరుమలేష్, మృతురాలి సభ్యులు పాల్గొన్నారు.

## నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి

- రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్లపై సమీక్ష



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 7 (జనంసాక్షి):** నీటి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ అధికారులు సిబ్బంది తో నీటి పన్ను వసూళ్ల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పి ఓ ఎస్ మిషన్ లకు ట్రాకింగ్ వ్యవస్థ ఉంటే ఐసిసి కేంద్రానికి అనుసంధానం చేయాలని వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా భువన్ సర్వే చేపట్టాలని ,గత 5 సం.ల నుండి పేరుకు పోయిన రూ.48 కోట్ల నీటి పన్ను లు బకాయిల ను ఆయా ప్రాంతాలు, బిల్.కలెక్టర్ ల వారిగా వసూళ్లు చేపట్టాలని కమర్షియల్ నల్లా కనెక్షన్ లను గుర్తించి వాటి బకాయిలు వసూళ్ళు చేయాలని నీటి సరఫరా కు సంబంధించి కార్పొరేషన్ ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు 300 మంది పన్ను బకాయిదారుల ను గుర్తించి వారికి ఫోన్ కాల్స్ చేసి పన్నులు చెల్లించేలా చూడాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్ఓలు శ్రీనివాస్ షహజాది బేగం, ఐటి మేనేజర్ రమేష్ ఆర్ఐలుబిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల పట్టివేత




**ఏటూరు నాగారం ఆగస్టు 07(జనంసాక్షి):** ఈరోజు ఉదయం 6 గంటలకు ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్ గారు తన సిబ్బందితో బస్టాండ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు చేతిలో బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించగా అట్టి వ్యక్తులను పట్టుకొని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద 55 లీటర్ల గుడుంబా దొరకగా అట్టి మొత్తాన్ని స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకొని వారి వివరాలు తెలుసుకోగా 1) జరుపుల శ్రీకాంత్, రాజు, వయస్సు:26, కులం లంబాడ, వృత్తి: కూలి, గ్రామం: రాంనగర్, మండలం గోవిందరావుపేట్ 2) బానోతు చందు సారయ్య వయసు కులం లంబాడ వృత్తిపూడి (గ్రామం: రాంనగర్ తండ3)గుగులోతు మమత, రాజు,వయసు: 22,కులం:లంబాడ అని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్సైలు రచిత్ర,నరేష్ ,ఏఎస్ఐ సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ బాబాజీ మరియు కానిస్టేబుల్స్ ధ్రువ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి

- సివిల్ జడ్జి ఎస్ శాలిని



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 07(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు మరియు లోక్ అదాలత్ లను కక్షిదారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శాలిని పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కోర్టు ఆవరణలో కక్షిదారులు మరియు వాదులతో న్యాయ చైతన్య సదస్సును న్యాయమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరిస్తూ ఖర్చులేని సులభమైన పరిష్కార ప్రక్రియ అని అన్నారు. అదేవిధంగా ఇంతకుముందు కోర్టు వరకు రానీ వివాదాలను న్యాయ సేవాధికార సంస్థ ప్రీ లిటిగేషన్ విధానంలో పరిష్కరిస్తుందని ఆమె తెలిపారు. సుప్రీం కోర్టు మరియు హైకోర్టులు ఆంగ్ల భాషలో వెలువరించిన తీర్పులను కృత్రిమ మేధస్సు పద్ధతి ద్వారా ప్రాంతీయ భాషలోనికి అనువదించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఉన్నత న్యాయస్థానాల యొక్క తీర్పులు అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు న్యాయమూర్తి వివరించారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు నాయశాఖ ఉద్యోగులు పక్షదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ సునీత పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ పెద్ద వంగర ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు




**పెద్దవంగర ఆగష్టు 07(జనంసాక్షి):** స్థానిక మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండలంలో వడ్డె కొత్తపల్లి గ్రామంలో ఘనంగా చేనేత దినోత్సవ ఉత్సవాలు చేనేతపై ఆధారపడిన వారిని చేనేత యొక్క ప్రాముఖ్య తను గుర్తు చేస్తూ పద్మశాలి లకు చేనేత కార్మికులకు సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున చారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతదేశంలో ఆగస్ట 7న జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి మరియు చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవం జరుపుకు ంటున్నారు.తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో ప్రారంభిం చారు. చేనేత కార్మికులు ఒక చీర నేయడానికి కుటుంబం మొత్తం నెలల తరబడి పని చేయడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం,వీరి యొక్క శ్రమను గుర్తించి వీరికి ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ ఎదునూరి శ్రీనివాస్.అధ్యక్షులు మల్లికార్జున చారి, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్,కోశాధికారి మధుసూదన్ రెడ్డి,ముత్తినేని శ్రీనివాస్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, గట్ల లక్ష్మి నారాయణ గుల్లపల్లి సదానందం,, సుభాష్ చంద్రబోస్, పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**చెన్నారావుపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** చెన్నారావుపేట, పాత ముగ్దుంపురం గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గురువారం చెన్నారావుపేట వన్, చెన్నారావుపేట టు, పాత ముగ్దుంపురం అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, జన్మదిన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మాధవి, అంగన్వాడీ టీచర్లు దేవమ్మ, విజయ, యాకలక్ష్మి, ఆయాలు కేతమ్మ, సుభద్ర, సిఏ సుధ, వివో కార్యదర్శి రజిత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మామిడాలపల్లి(మామిండ్లపల్లి) అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్యారాణి, ఆయా సింధుజ, ఆశ వర్కర్ రమాదేవి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## నర్సరీ చట్టం ప్రకారం విధిగా నిబంధనలు పాటించాలి

• జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్



**చిట్యాల ఆగస్టు 7(జనంసాక్షి):** లైసెన్స్ దారులు నర్సరీ చట్టం ప్రకారం విధిగా నిబంధనలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని జూకల్ ,చల్లగరిగ గ్రామ శివారులోని మిరప నర్సరీలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మిరప నర్సరీలకు లైసెన్సుల రెన్యువల్ తప్పనిసరి అని తెలిపారు. నర్సరీ చట్టం ప్రకారం విధిగా నిబంధనలు పాటించి నిర్వహణలో రిజిస్టర్లు తప్పనిసరిగా నిత్యము అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు .నర్సరీ పాటించే సస్య రక్షణ చర్యలు, నారు, వయసు, అమ్మకాలు మొదలైన వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని, మిరప నారును కేవలం 35 నుంచి 40 రోజుల వరకే పెంచాలని, వాటి ఉత్పత్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. నర్సరీ చట్టం ఉల్లంఘించే నర్సరీలపై చట్టపరమైన చర్యలు తప్పవని, పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ హెచ్చరించారు.

## ఐటిఐ ప్రవేశాలకు గోడపత్రిక ఆవిష్కరణ



**భూపాలపల్లి, ఆగస్ట్ 7 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐ లో ప్రవేశానికి ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం వాక్ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలెక్టర్ ఛాంబర్ లో ఐటీఐ ప్రవేశాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు గడువు 28.08.2025 వరకు ఉందని, దరఖాస్తు కోసం వెబ్సైట్ ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేయాలని సూచించారు. ప్రతి రోజు ఐటీఐ పని వేళ్లలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం వంటి గంట వరకు అభ్యర్థులు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని, ఆధార్, విద్యార్థి ఫొటో, సర్టిఫికెట్లు, టీసీ, 10వ తరగతి మెమోలు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థులు అవసరమైన డాక్యుమెంట్లు అప్లోడ్ చేయకపోతే అడ్మిషన్ నిలుపుదలవుతుందన్నారు. ఫోన్నంబర్ ఐడి, కౌన్సిలింగ్ కోడ్ తప్పనిసరిగా పొందాలని తెలిపారు. అవసరమైన సమాచారం కోసం 8500456034 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఐటిఐ ప్రిన్సిపల్ జుమ్లానాయక్, ఉపాధి కల్పన అధికారి శ్యామల పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీటీం, భరోసా అవగాహన సదస్సు




**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 07 (జనంసాక్షి):** మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం జడ్పీహెచ్ఎస్ కంకర బోర్డ్ లో మహబూబాబాద్ షీ టీం, భరోసా, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్,డ్రగ్స్, మత్తు పదార్థాలు, మైనర్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. అలాగే షీ టీం మొబైల్ నెంబర్స్ వాట్సాప్ నెంబర్స్ 87126 56935 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుం టామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని పేర్కొన్నారు.ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు.మత్తు పదార్థాలు గంజాయి శరీరానికి హాని చేయడంతో పాటు జీవితాలను అంధకారులోకి నెట్టివేస్తాయని పేర్కొన్నారు. ఈ క్షణం చేసే తప్పుతో జీవితాంతం కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుందని పేర్కొన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి మానుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వం ద్వారా నిర్వహించబడే డి అడిక్షన్ సెంటర్లో ఉచితంగా కౌన్సిలింగ్ ఇస్తారని పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మాలోత్ కోటియా నాయక్, అధ్యాపక సిబ్బంది, షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్, జోష్ణ, రేణుక పాల్గొన్నారు..

# విధులకు హాజరు కాని ఉపాధ్యాయున్ని తొలగించాలి

• తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్



**మల్హర్, ఆగష్టు 07(జనంసాక్షి):** ఈరోజు మండల కేంద్రమైన తాడిచర్లలో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం పెద్దతూండ్ల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పిన్నింటి వేంకటేశ్వర్ రావు,గత మూడేళ్ళుగా పాఠశాలకు రాకుండా ప్రయివేటు వ్యాపారాలుచే సుకుంటూ,ప్రభుత్వ సెలవుల్లో మాత్రమే వేతనం పొందుతున్న అతన్ని వెంటనే విధుల్లో నుంచి తొలగించి,అతనికి కొమ్ము కాస్తున్న జిల్లా డిఈఓను సస్పెండ్ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,గురువారం ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం చేపట్టిన మ్యాచువల్ ట్రాన్స్ పర్ లో భాగంగా 21, జూన్,2022లో జాయిన్ అయిన వేంకటేశ్వర్ రావు 2024 జూన్ 12 వరకు దాదాపు 28 నెలలుగా లాంగ్ లివ్ పెడుతూ,ఆయన స్థానంలో వేరే ఉపాధ్యాయులను జాయిన్ కాకుండా వేకెన్సీ ఇవ్వకుండా చదువుల్లో విద్యార్థులకు నష్టం చేసిన, ఇతగాడి చరిత్రను స్థానిక ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ లకు జిల్లా డిఈఓ కు పంపిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెచ్చే ఇతనివద్ద నుంచి జిల్లా విద్యాధికారి మామూళ్లు తీసికొని చూసిచూడనట్లుగా చేయడం సరికాదన్నారు.అటు ప్రయివేటు వ్యాపారాలు చేసుకుంటూ, ఇటు ప్రభుత్వ ఉద్యోగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వస్తున్న ఇతనికి జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు వతాస్తు పలకడంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూడేళ్ళుగా విద్యాశాఖ నిద్రమత్తులో జోగడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్,ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ ఐతే బాపు, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ దినోత్సవం



**మంగపేట ఆగస్ట్ 07 (జనంసాక్షి):** మండలంలోని కమలాపురం జడ్పీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్షాబంధనం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసిల్దార్ నాగ మల్లేశ్వరరావులు హాజరయ్యారు. వారికి పాఠశాలలోనీ విద్యార్థినిలు రక్షాబంధనం కట్టారు. అనంతరం పాఠశాలలోని బాలురులకు బాలికలు రక్షాబంధనం కట్టారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలో చదివేటువంటి విద్యార్థులు అందరూ పైకమత్యంతో ఉండాలని అలాగే ఆచార సంప్రదాయలను కొనసాగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

## రాఖీ బంధం పాట పోస్టర్ ఆవిష్కరణ



**చిట్యాల ఆగస్టు 7 (జనంసాక్షి):** మండల కేంద్రంలో పడిదల రాజేందర్ రచించిన రాఖీ బంధాన్ని కల్పిన పాట పోస్టర్ను గురువారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగనే రక్త బంధం కంటే ప్రపంచంలో ఏదీ లేదని సోదర భావంతో కలిగి ఉండాలని తెలిపారు. మన సంస్కృతిని కాపాడే పాటలు రావాలని అంతరించిపోతున్న కలలను కాపాడాలని అన్నారు .చిట్యాల మండలం అంటేనే కళాకారులకు పుట్టినిల్లు అని ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు .అనంతరం కళాకారులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు గుర్రపు తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, యువజన నాయకులు శరత్ కుమార్, గాయకులు మిద్దెపాక మధు, గాయని జేరిపోతుల సంధ్య, కొరియోగ్రాఫర్ ప్రభాస్ ,మ్యూజిక్ డైరెక్టర్ సాయికిరణ్ ,నటులుగా దాసారపు నరేష్ ,పుల్ల ప్రతాప్, రేణుక ,మాధవి, మమత, గాయకులు దూడపాక దివాకర్ పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా

• చాగర్లముడి శ్రీధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**మరిపెడ ఆగస్టు 7 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లముడి శ్రీధర్ డిమాండ్ చేశారు. పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో చాగర్లముడి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపా ధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని శ్రీధర్ కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని చెప్పారు. డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ



మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాయగాని రాంమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్ ,మండల బాధ్యులు శ్రీను,లెనిన్, శ్రీధర్, భరత్, సురేష్ ,కేదారి, రవి, జహీరుద్దీన్, వెంకటేశ్వరరావు,సందీప్, పాల్గొన్నారు.

# డాక్టర్ కండే అర్చనకు పీహెచ్‌డి డిగ్రీ

• హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాలు

**భీమదేవరపల్లి:ఆగస్టు07(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామానికి చెందిన డాక్టర్ కండే అర్చన జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్టీయూ), హైదరాబాదులో పీహెచ్.డి డిగ్రీ పొందుకున్నారు. ఆమెకు ఈ విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్), ఇతర దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన డాక్టర్ అర్చన, చదువులో చూపిన ప్రతిభతో ఉన్నత విద్యను పూర్తి చేసి ప్రస్తుతం మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె పీహెచ్.డి పరిశోధన "ఇమేజ్ ప్రోసెసింగ్, డీప్ లెర్నింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి సాధారణ, అసాధారణ ప్రవర్తన సంఘటనల వర్గీకరణ" అనే అంశంపై సాగింది. ఈ పరిశోధనలో ఆమె, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వి. కామాక్షి ప్రసాద్ నేతృత్వంలో జెఎన్టీయూ సిఎస్‌ఈ విభాగంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె పరిశోధన, ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ, ప్రవర్తన విశ్లేషణ వ్యవస్థల అభివృద్ధికి దోహదపడేలా రూపొందించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మాట్లాడుతూ తన విద్యా ప్రయాణంలో తోడ్పాటినిచ్చిన కుటుంబ సభ్యులకు, మార్గదర్శకులకు కృతజ్ఞ



తలు తెలిపారు. నిరంతర ప్రోత్సాహం, ఆశీర్వాదాలతో తన విజయానికి మూలం కుటుంబమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎంఆర్పీఎస్ ఇంచార్జి మాట్లవెంకటస్వామి, ఎంఆర్పీఎస్ వంగర అధ్యక్షుడు గిన్నారపు కుమారస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ ఆమెను సన్మానిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నిరుపేద కుటుంబం నుంచి ముందుకు వచ్చి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అత్యున్నత విద్యా డిగ్రీని సొంతం చేసుకోవడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# సింగరేణిలో తీసుకుంటున్న రక్షణ చర్యల గురించి సమీక్ష సమావేశం

**భూపాలపల్లి, ఆగస్ట్ 7 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి సంస్థలో జీరో ప్రమాదాలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి. సూర్యనారాయణ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో 18వ రక్షణ త్రై పాక్షిక సమావేశం భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గని ప్రమాదాల్లో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏరియా సేఫ్టీ అధికారి జివిల్ ప్రసాద్. గత 17వ రక్షణ సమావేశ మినట్స్‌పై ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు డిఎంఎస్ డిడిఎంఎస్‌లు మాట్లాడుతూ తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి లక్ష్యంతో కూడిన ఉత్పత్తి చేయాలని అందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎం ఎస్ ఉమేష్ మధుకర్ సావర్కర్, డి ఎం ఎస్, ఎస్. ఆనంద్ వెల్, డిడి ఎంఎస్, సనత్ కుమార్, డిడి



ఎమ్మెస్ కమలేష్ కుమార్ వర్మ, సిహెచ్ శ్రీనివాస్ జిఎంసేఫ్టీ కార్పొరేట్,ఎస్ మధుసూదన్ జిఎం సేఫ్టీ ఆర్ జి రీజియన్, కే శ్రీనివాస్ రెడ్డి జిఎం రెస్క్యూ, వన్ గ్రూప్ ఏజెంట్, మాటూరి రవీందర్, ఓసిటుపిఓ, శ్యాంసుందర్, ఓసి త్రీ పిఓ, బిక్షమయ్య జివిల్ ప్రసాద్ ఏరియా సేఫ్టీ అధికారి, ఏం రమేష్ ఏఐటీయూసీ, బ్రాంచ్ సెక్రెటరీ, బి మధుకర్ రెడ్డి ఐఎన్‌టిసి వైస్ ప్రెసిడెంట్,రమేష్ రిప్రజెంటివ్, ఇతర ఉన్నత అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ,యూనియన్ ప్రతినిధులు సంక్షేమ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా చేనేత దినోత్సవం

• ర్యాలీ నిర్వహించిన పద్మశాలీలు

**పాలకుర్తి, ఆగస్టు 07(జనంసాక్షి):** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు గుడివాడ చౌరస్తా నుంచి పాలకుర్తి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు చిలుకమారి వెంకటేశ్వర్లు, మాచెర్ల సారయ్య, మేడారపు సుదాకర్ మాట్లాడుతూ శ్రమకు తగిన పలితం లేకపోయిన శ్రమను నమ్ముకొని బతికీడుస్తు న్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వడ్డీలేని రుణాలు ఇచ్చి అదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం జియో ట్యాగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చిదురాల ఎల్లయ్య. పెనుగొండ రమేష్, కూరపాటి సుదర్శన్,




దేవసాని కృపాకర్. పెనుగొండ సోమేశ్వర్, కిషయ్య, చిదురాల మార్కెండయ్య, కాటబత్తిని సోమన్న, రాపోలు లక్ష్మణ్, చిదురాల ధనుంజయ, చిలుక మారి సోమేశ్వర్, వరప్రసాద్, శ్రీధర్, ఈగ శ్రీనివాస్, ఉన్నారు.

# 12న పాలకుర్తికి మంద కృష్ణ మాదిగ రాక



**పాలకుర్తి, ఆగస్టు 7(జనంసాక్షి):** ఈ నెల 12న నియోజకవర్గ కేంద్రంలోని పాలకుర్తిలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ హాజరవుతున్నట్లు ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, వీహెచ్పీఎస్ అధ్వర్యంలో జిల్లా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిగా హాజరైన సునీల్ మాదిగ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను తప్పకుండ దివ్యాంగుకు రూ. 6 వేలు పెన్షన్ అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 లక్షల మంది పెన్సన్ దారుల పక్షాన మంద కృష్ణమాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మంద కృష్ణమాదిగ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి కుమార్, బిర్రు నాగేష్, గడ్డం సోమరాజు, రవీందర్, చెరిపల్లి యాదగిరి స్వామి, దండు రామచంద్రు, ఉన్నారు.

# అమెరికా డాల్లాస్‌లో సింగపురం ఇందిరకి ప్రత్యేక ఆహ్వానం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 07 (జనంసాక్షి):** యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా(యు.ఎస్.ఎ) దేశంలో టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ సిటీలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసి) వారు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘన పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరని వారితో పాటు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఇందిరాను వారు శాలువాలతో సన్మానించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ స్థితిగతులగురించి చర్చించుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రాష్ట్రంలో పార్టీ మరింత బలపడడానికి మరి ఇతర అంశాలపై మాట్లాడారు. తను ఇంచార్జిగా నిర్వహి స్తున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో తాజా పరిస్థితులపై పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే,లోక్సభ ప్రతిపక్ష నేతరాహుల్ గాంధీని కలిసి వివరించాలని నిర్ణయించారు. అదేవిధంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసి) ఎల్లవేళలా అండగా ఉంటుందని సింగపురం ఇందిరకి హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సౌత్, వెస్ట్ ప్రెసిడెంట్ గురుదేవ్, కన్వీనర్ నీరజ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అచ్యుత్,జనరల్ సెక్రటరీ రమణారెడ్డి, కోశాధికారి కంచర్ల భగీరథ,టిపిసిసిసభ్యులు సూర్యోదేరాహుల్, భాగ్యనగర్ వేణు,శ్రీధర్ పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు

• తాటికొండలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 07 (జనంసాక్షి):** పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలు అని తల్లి పాలకు మించిన ఆహారం మరొకటి లేదని అంగన్ వాడి టీచర్‌లు పద్మ, ధనలక్ష్మి, సులోచన, అరుణా దేవి అన్నారు.మండలంలోని తాటికొండ గ్రామ పంచా యతీ కార్యాలయంలో అన్ని అంగన్వాడి సెంటర్లల ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుకు అవసరమైన పోషకాలు తల్లిపాలలో నే ఉంటాయని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించడం వలన ఆ బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని ఇతర ద్రవ పదార్థాలు పట్టించ కూడదని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

### విద్యార్థులు బెండ జోల్ టాబ్లెట్స్ తప్ప సరిగా వాడాలి



**బచ్చన్నపేట ఆగస్టు 7 (జనంసాక్షి):** ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా బెండజోల్ టాబ్లెట్స్ వాడాలని మండల వైద్య అధికారి డాక్టర్ సృజన తెలిపారు. గురువారం స్థానిక హాస్పటల్లో ఎన్‌డిడి ప్రోగ్రాం మీద అవగాహన సదస్సు ఆమె మాట్లాడుతూ సోమవారం 11 వ తారీఖున ప్రతి స్కూల్లో ఈ కార్యక్రమంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు. స్కూల్ టీచర్లతో పాటు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ స్టెల్లా. డాక్టర్ అరుణ్. కుమారి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

- మాజీ ఎంపీ సీతారాం నాయక్



**గూడూరు,ఆగస్టు 07,(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామ పంచాయతీకి చెందిన కోరే పాపయ్య తల్లి మృతి చెందాగా విషయం తెలుసుకున్న బీజేపీ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ స్థానిక నాయకులతో కలసి వారి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, ఆత్మకు శాంతి చేకురాలని వేడుకొన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యలకు మనోధైర్యాన్ని కల్పించి, అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో రాసమల్ల వెంకటేశ్వర్లు, మేరెడ్డి సురేందర్, చెల్పూరి వెంకన్న, బత్తుల లక్ష్మన్, రాంబాబు నాయక్, సోమునాయక్, పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**కాసిపేట ఆగస్ట్ 7(జనంసాక్షి):** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధిక అన్నారు గురువారం ముత్యంపల్లి అంగన్ వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు సూపర్ వైజర్ రాధిక మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగించాలని తలిపాలలో బిడ్డ ఎదుగుదల కావలసిన పోషకాలు ఉంటాయని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, విజయ అంగన్ వాడి టీచర్ జాడి జ్యోతి, ఆశ వర్కర్ పార్వతి, హెల్పర్ విజయలక్ష్మి, గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కార్యక్రమం

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా నస్పూర్ లోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్ యందు నస్పూర్ ప్రవేటు స్కూల్ బస్ డ్రైవర్స్ తో ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమం పిఎస్ సిసిసి నస్పూర్ ఎస్.ఐ.పి ఉపేందర్ రావు పోలీస్ సిబ్బంది తో కలిసి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.పి మాట్లాడుతూ డ్రైవర్స్ అందరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్ లే స్కూల్ బస్సు నడపాలని, ప్రతి యొక్క స్కూల్ బస్సు కు ఇన్సూరెన్స్ పిట్నెస్,పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని,బస్సు లో సీటు సామర్థ్యం మేరకు స్కూల్ పిల్లలను కూర్చోపెట్టాలని,మద్యం త్రాగి స్కూల్ బస్సు నడపరాదని,ట్రాఫిక్ చట్టం గురించి స్కూల్ బస్సు డ్రైవర్స్ సభ్యులకు తెలిపినారు.

### విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జాయింట్ డైరెక్టర్ కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ అమర్ సింగ్



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 07(జనంసాక్షి):** వర్షాకాలంలో వచ్చే కీటక జీనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు జిల్లాలో అమలు తీరును పరిశీలించడానికి జాయింట్ డైరెక్టర్ కీటక జనిత నియంత్రణ అధికారి డాక్టర్ అమర్ సింగ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగును సందర్శించి, మాట్లాడుతూ, ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణనలో అలసత్వం వహించకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమయపాలన పాటించాలని తెలిపారు. హాస్పటలో ఉన్న అన్ని వార్డులను పరిశీలించి, వైద్య సేవలు పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలతీరుని అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని గ్రూపుల రక్త నిల్వలను నిల్వ ఉంచుకోవాలని, డ్రగ్ స్టోర్ లో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకుని మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ లాంటి వర్షాకాల వ్యాధులకు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని, జ్వరం ఉన్న ప్రతి రోగికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, టీ హబ్బులో అన్ని రకాల రక్త పరీక్షలను చేసి వాటి రిపోర్టులను సరి అయిన టైంలో అన్ని హాస్పిటలకు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిం డెంట్ చంద్రశేఖర్, హాస్పిటల్ అడిషనల్ డైరెక్టర్ గఫర్, టీ హబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రశ్నించడం మర్చిపోయిన వ్యక్తి తన ఉనికిని కోల్పోతాడు



**భూపాలపల్లి, ఆగస్ట్ 7 (జనంసాక్షి):** భారత రాజ్యాంగంలో పొందుపర్చబడిన గిరిజన హక్కులు ఏమున్నాయి అనేది తెలుసుకొని వాటిని వినియోగించుకోవాలని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం సమావేశం నిర్వహించారు. గిరిజన హక్కుల పరిరక్షణ, హక్కుల వినియోగం అనే అంశం మీద జడ్జి ప్రసంగించారు. విద్యార్థులు హేతుబద్ధమైన ప్రశ్నలు వేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రశ్నించడం మర్చిపోయిన వ్యక్తి తన ఉనికిని కోల్పోతాడని అన్నారు. విద్యార్థులు పోషక ఆహారాన్ని భుజించాలని, ఆరోగ్యంగా వున్నప్పుడే చదువుకోవడం సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్ , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు , పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సమ్మయ్య నాయక్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ , జి.ప్రియాంక , సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు , మొయినుద్దీన్ , సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ దే విజయం

- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కరపత్రాల ఆవిష్కరణ
- మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్



**గూడూరు,ఆగస్టు 07(జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు.మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కరప త్రాల ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా మాజీ ఎంపీ సీతారాం నాయక్ హాజరై, కరపత్రా లను ఆవిష్కరించినారు. ఈసందర్బంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ మహా సంప ర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం గత పది సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్రానికి కేటాయించిన నిధులను రాష్ట్రంలో ప్రజలకు వివరించి, ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న,ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్, మెరుగు మల్లయ్య,మేరెడ్డి సురేందర్,నల్లగొండ అనిల్, సోము నాయక్,బత్తుల లక్ష్మన్, మోతిలాల్,నాగరాజు, యెలుగం రవి,గుండెబోయిన మల్లేష్,చెల్పూరి శ్రీశైలం,చెల్పూరి రాజు, శ్రీనివాస్,కొమ్మాలు,సినియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత దినోత్సవం



**పరకాల, ఆగస్టు 7 (జనంసాక్షి):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలో గురువారం రోజున పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికుల కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్, శ్రీనివాస చేనేత సంఘం చైర్మన్ మంత్రి రాజేందర్, పరకాల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు బాసాని దయాకర్, అడికెల శ్రీనివాస్, సామల రాజేందర్, పోరండ్ల సంతోష్, మెండు రవీందర్, చిదురాల దేవేందర్, రాచర్ల అశోక్, దార్న కుమారస్వామి పాల్గొన్నారు.

### జోజిపేట నారాయణ తండాలో

## తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని జోజిపేట నారాయణ తండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శౌరీలు, పంచాయతీ కార్యదర్శి నరసింహ రాములు, ఉపాధ్యాయులు ఉమ, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## నూతన ఏపీఎంగా మాదారపు రవి



**బచ్చన్నపేట జులై 7 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల నూతన ఏపీఎంగా మాదారపు రవి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంత కుముందు ఇక్కడ పనిచేసిన ఏపిఎం కొత్తపెల్లి నాగేశ్వరరావు లింగాల గణపురం బదిలీ కాగా నర్మెట మండలంలో పనిచేసిన రవి బచ్చ న్నపేట మండల కేంద్రానికి వచ్చారు. బచ్చన్నపేట మండల నూతన ఏపీఎంగా మాదారపు రవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కొత్త గా వచ్చిన ఏపిఎంకు సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీసీలు కందుకూరి విజయలక్ష్మి. తిరుమల. నర్సింలు. సత్యనారాయణ. ఎంఎస్ సిబ్బంది రవీందర్. నవీన్. యాదగిరి పాల్గొన్నారు.

# ప్రొ.జయశంకర్ విగ్రహ ఆవిష్కరణకు బయల్దేరిన బిఆర్ఎస్ నాయకులు

• అమర వీరులకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్





**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 07 (జనంసాక్షి):** మందమర్రి బస్టాండ్ ఏరియాలో ప్రతిష్ఠించిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పట్టణం నుండి వాహనాలతో ర్యాలీగా వెళ్ళారు. ముందుగా జయశంకర్ చౌక్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులర్పించి , సూపర్ బజార్ చౌరస్తాలోని తెలంగాణ తల్లికి పూలమాల వేసి, రామాలయం చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ అమలు కాని హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని విమర్శించారు. అనవసరమైన విషయాల్లో దృష్టి పెట్టి ప్రజలకు అవసరమైన విషయాల్లో ముఖ్యమంత్రి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. సింగరేణి ప్రాంతంలో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచకుండా కార్మిక లోకాన్ని మోసం చేశారని మండిపడ్డారు. ఇన్కంటాక్స్ నుండి మినహాయింపు, 200 గజాల ఇంటి స్థలం, వడ్డీలేని రుణాలు, ఇండ్ల పట్టాలు మంజూరు చేయని అసమర్థ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుండి రైతుల పంట పొలాల్లోకి నీరు అందించాల్సిందేనని ప్రధానంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, చెన్నూరు నియోజక వర్గ ఇంచార్జ్ డా. రాజరమేష్ బాబు, పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్, యువ నాయకులు పాల్గొన్నారు.

# సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ

**భీమదేవరప:ల్లిఆగస్టు07(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం ములుకనూలో అంబేద్కర్ కూడలి వద్ద గురువారం భారత కమ్యునిస్ట్ పార్టీ సీపీఐ తెలంగాణ 4వ మహాసభలును జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనరాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగోవ మహాసభలు మేడ్చల్ జిల్లాలో ఈనెల 20,21,22,వ తేదీలలో జరుగుతున్నాయి.ఈ సభలను జయప్రదం చేయాలని కోరుతూ.మహా సభల కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సం,సందర్భంగా ఈ మహా సభలో అత్యంత ప్రాముఖ్యత వంద సంవత్సరాలలో కమ్యూనిస్టు పార్టీ చరిత్ర పార్టీ పోరాటాలు దేశ స్వతంత్ర ఉద్యమంలో అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పార్టీ చేసిన పనులను స్మరిస్తూ భవిష్యత్తులో పార్టీని ప్రజల్లో తీసుకెళ్లడానికి అవసరమైన ఆలోచనలు చేసి పార్టీని మరింత ప్రజల్లో తీసుకెళ్లి బలమైన ఉద్యమాలు నిర్వహించి.ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేస్తుందని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో పేదల వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి,మండల కార్యదర్శి ఆదరి రమేష్,సుంచు కుమారస్వామి, కవముపల్లి కిషన్,చిలక శ్రీను,బోడ బాలరాజు,సరిత,పాల్గొన్నారు.

# ఛలో జనగామకు తరలిన తొర్రూరు బీజేపీ శ్రేణులు

**తొర్రూరు ఆగస్టు 7 (జనంసాక్షి):** భారతీయ జనతాపార్టీ (బీజేపీ) రాష్ట్ర నూతన అధ్యక్షులు గౌ "శ్రీ"ఎన్.రాంచందర్ రావు గారు రాష్ట్ర రథసారథి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా పర్యటన చేస్తున్న సందర్భంగా ఈరోజు జనగామ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మరియు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది.స్థానిక గెస్ట్ హౌస్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు రాష్ట్ర అధ్యక్షుడు గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించే దిశగా కారయకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నారు అని,వారు ఏ జిల్లా కు వెళ్ళినా పెద్ద ఎత్తున ర్యాలీలు చేస్తూ స్వాగతం పలుకుతూ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి తమ సంఘీ



భావం తెలిపేందుకు ఆసక్తి చూపుతున్నారు అని,కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తే రాంచందర్ రావు గారి నేతృత్వంలో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వచ్చి కాషాయ జెండా ఎగురవేయడం ఖాయంగా ఉన్నదని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల , వివిధ మోర్చాల మరియు బూత్ కమిటీల బాధ్యులు రంగు రాములు,కొలుపుల శంకర్,రచ్చ కుమార్, పల్లె కుమార్,ఆర్.రాజ కుమార్, విష్ణు ,సంతోష్, సందీప్, నవీన్, శివ,శ్రీనాథ్,యాకన్న, సురేష్, రవితేజ,ఛలపతి రాజ్, భాస్కర్ నాయక్, శ్రీకాంత్ , మహేష్,భషీర్, సాయి, మెండీస్ , విశాల్, రాజ్ కుమార్, అశోక్, పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ బాక్సులు

• జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 7, (జనంసాక్షి):** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు గుజరాత్ రాష్ట్రంలోని జాంనగర్ కలెక్టర్, ద్వారక జిల్లా (దేవభూమి) కంబలియా డిప్యూటీ కలెక్టర్ లను కలిసి ఆయా జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను సేకరించుకుని బృంద సభ్యులు గురువారం మంచిర్యాల జిల్లాకు చేరుకున్నారని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు 970 బ్యాలెట్ బాక్సులతో దాదాపు 3 వేల 200 కిలోమీటర్లు ప్రయాణించి పోలీసు బందోబస్తుతో బ్యాలెట్ బాక్సులను తీసుకుని వచ్చిన మండల పంచాయతీ అధికారులు అజ్మత్ అలీ, శ్రీపతి బాపు రావు, పంచాయతీ కార్యదర్శి సుమన్, డిపిఎం నరేందర్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. బ్యాలెట్ బాక్సలను నస్పూర్‌లో గల సిఐఎస్ఎఫ్ క్వాటర్లలో భద్రపరచడం జరిగిందని తెలిపారు.కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సర్దార్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# మృతుల కుటుంబాలను పరామర్శించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి



**చెన్నారావుపేట, ఆగస్టు 7(జనంసాక్షి):** మృతుల కుటుంబాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పరామర్శించారు. ఎల్లాయగూడెం మాధవ నగర్ కాలనీ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు పుటికల అఖిల్ తండ్రి నరసయ్య, పాపయ్యపేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగిత చిలుకమ్మ, భూక్య లచ్చులు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు భూక్య భాస్కర్, మండల కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకల కనకమల్లు, కంచె ప్రభాకర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, పాల్గొన్నారు.

# పిఆర్టియు(టిఎస్)మండల కార్యదర్శిగా మాదారపు అశోక్ ఎన్నిక

• పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి



**గూడూరు,ఆగస్టు 07(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పిఆర్ టియు కార్యదర్శిగా మాదారపు రమేష్ ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .ఈసంద ర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పిఆర్టియు సంఘం బలోపేతం కోసం కృషి చేశారని అందుకే అయన సేవలను గుర్తించి మండల కార్యదర్శి గా పదవి బాధ్యతలు అప్పగించినట్లు వారు తెలిపారు.నూతన కార్యదర్శి మాదారపు అశోక్ మాట్లాడుతూ...సంఘ నియమావళి ప్రకారం నడుచుకుం టూ,సదా సంఘ సభ్యులకి అందుబాటులో ఉంటూ,సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీధర్,మండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చింత అర్జున్,రాష్ట్ర బాధ్యులు లక్ష పతి,బాలయ్య,పి.విజయ్ కుమార్,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు తొగరు కమలాకర్ రెడ్డి,షాహిద్ అలీ,మనుగొండ రమేష్,నీలం రమేష్,మండల బాధ్యులు వి.గోపీనాథ్, మనోహర్,సీనియర్ సభ్యులు కృష్ణమూర్తి, పగడయ్య ,ఎసురేష్,బాలమురళీ, పొనుగోడు పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

• బైక్ ర్యాలీ నిర్వహించిన పద్మశాలీలు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 07 (జనంసాక్షి):** జాతీయ చేనేత దినోత్సవాన్ని క్యాతనపల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీలు పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి, చేనేత కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వనం సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ఎత్తివేసి నేతన్నలను ఆదుకోవాలన్నారు. నేతన్న నేసిన వస్త్రాలను అన్ని ప్రభుత్వ రంగాలలో ఉన్న కార్మికులకు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆడేపు తిరుపతి, కోశాధికారి వేముల వెంకటేశం, ఉపాధ్యక్షులు ఆడేపు కృష్ణకుమార్, అక్కపెల్లి సమ్మయ్య, సహాయ కార్యదర్శి వేముల అశోక్, నాయకులు మల్లేష్, లింగయ్య, సారంగపాణి, వెంకటస్వామి, లక్ష్మణ్, రవీందర్, ప్రేమ్ సాగర్, పాల్గొన్నారు.

# చెన్నారావుపేట, నెక్కొండ ఎస్‌జిఎఫ్ఐ జోనల్ సెక్రటరీగా వీరగొని స్వప్న

**విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**చెన్నారావుపేట ఎంఈఓ బైరి సరళ**



**చెన్నారావుపేట, ఆగస్టు 7(జనం సాక్షి):** చెన్నారావుపేట, నెక్కొండ మండలాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) జోనల్ సెక్రెటరీగా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ తెలిపారు. గురువారం మండలంలోని జల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ సమావేశానికి ఎంఈఓ సరళ అధ్యక్షత వహించి మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థులకు క్రీడల పై ఆసక్తిని పెంపొందించేలా వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేలా వ్యాయామ ఉపాధ్యాయులు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా శారీరకంగా బలంగా ఉన్న వారే మానసికంగా దృఢంగా ఉంటారని క్రీడల ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని, రెండు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు రాబోయే రోజుల్లో జరిగే జోనల్, జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చొరవ చూపాలని కోరారు. జోనల్ సెక్రెటరీగా ఎన్నికైన వీరగోని స్వప్నను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి, సతీష్, నరసింహులు, సుజాత, కమలమ్మ, మంజుల, పాల్గొన్నారు.



# గర్భిణీలకు సీమంతాలు

- **చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం**

చెన్నారావుపేట, ఆగస్టు 7 (జనం సాక్షి): మండలంలోని అక్కల్ చెడ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలను నిర్వహించారు. అలాగే చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను చేపట్టారు. తదనంతరం తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నూనె కవిత, కూనమల్ల స్వరూప, భూక్య సరిత, ఆయాలు పెండ్యాల జ్యోతి, మాలోతు జ్యోతి, ఆగమ్మ, వివో అధ్యక్షురాలు సరస్వతి, ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్త రేణుక, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్యం అందాలంటే.. సాహసం చేయాల్సిందే



**నార్నూర్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** వర్షాకాలంలో వాగు సమీపంలోని గ్రామాలకు వెళ్లాలంటే స్థానికులతో పాటు ప్రభుత్వ ఉద్యోగ స్తులకు సాహసం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ గ్రామ సమీపంలోని వాగుల్లో నిత్యం నీరు ప్రవహిస్తున్నది. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వాగుల వద్ద నిరీక్షించాల్సి వస్తున్నది. ఇక్కడి గ్రామస్తుల పరిస్థితి ఆగమ్య గోచారంగా మారింది. అత్యవసర సమయంలో కనీసం ఆంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. భారీ వర్షాలు కురిస్తే ప్రజలు బయట ప్రపంచానికి దూరంగా ఉంటారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మలంగి పంచాయతీ పరిధిలోని బారికరావు గూడ గ్రామంలో గాదిగూడ మండలంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వాగు దాటి గురువారం వైద్య సేవలు అందించారు. కనీసం ఆ గ్రామానికి వాహనం వెళ్లలేని పరిస్థితులలో కాలినడకన వెళ్లి వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్థానికులకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ ఆడే సంజయ్, వైద్య సిబ్బంది చంద్రకళ, వినోద్, ఆశా కార్యకర్తలు ఆ కార్యకర్తలు మొత్తుబాయి, మొతుబాయి, లక్ష్మీబాయి ఉన్నారు.

# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- **ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 07 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నామల రవి భార్య సరిత గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య రిత్యా హాస్పిటల్ లో చికిత్స కొరకు మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువా రం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి ని అంద జేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెంది న నామల రవి భార్య సరిత గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యరిత్యా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నం దున చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలియజేయటం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నామల సరిత కి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి, లబ్దిదారునికి ఎల్ఓసీ అందజేయడం జరిగింది అని అన్నారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలేపల్లి రంజిత్ రెడ్డి , నామాల మల్లేష్ , పశుల వెంకటేష్ నామాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌ను నేషనల్ క్వాలిటీ సెంట్రల్ టీమ్‌మెంబర్స్ సందర్శన



**మహదేవపూర్, ఆగస్టు 7 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బ్రాహ్మణపల్లి సబ్ సెంటర్ ను గురువారం రోజున నేషనల్ క్వాలిటీ అస్సూరేన్స్ సర్టిఫికెట్ గుర్తింపు కొరకు సెంట్రల్ టీమ్ మెంబర్స్ రమణి, గంగాధర్, సందర్శించారు. ఈ సందర్భంగా సెంట్రల్ టీ వైద్య ప్రమాణాల గురించి ప్రత్యేకంగా పరి శీలించి వివరాలను నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సందీప్. చిరంజీవి కాలేశ్వరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు డి డి ఎం మధు. హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య. ఏఎన్ఎంలు. పాల్గొన్నారు.

# మల్లంపల్లి వద్ద కుంగిన కెనాల్ బ్రిడ్జి

**జాతీయ రహదారిపై నిలిచిన రవాణా**

**వాహనాలను మళ్లిస్తున్న పోలీసులు**



**మల్లంపల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి) :** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న కెనాల్ బ్రిడ్జి గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో కుంగిపోయింది. గతంలో కుంగిపోవడంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజు రు కాగా అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ ఆరు నెలుగా పనులు చేపడుతున్నాడు. కాల్వపై బ్రిడ్జి ఉండడంతో కింది భాగంలో నీళ్లు వెళ్లేందుకు పైపులు వేశారు. పైపు లు, బ్రిడ్జికి మధ్యలో గతంలో నిర్మాణంలో ఉపయోగించిన రాళ్లు, మట్టి ఉంది. ప్రస్తుతం అవి కూలిపోవడంతో బ్రిడ్జి కుంగిపోయింది.



# ఐత ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి అంతక్రియలు

- **పాల్గొన్న టేకుమట్ల మండల కాంగ్రెస్ నాయకులు**

**టేకుమట్ల ఆగస్టు 06 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్టేట్ ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తల్లి ఐత లక్ష్మిబాయి మరణించిన విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాత్రృ శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ అధ్వర్యంలో వారి ఇంటికి వెళ్ళి అంత్యక్రియలో పాల్గోని వారిని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవిందర్,పుల్యాల గాంధీ, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, మండల నాయకులు బండి సదానందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులు ఆన్లైన్ పరీక్షలో పాల్గొని బహుమతిని సాధించండి

- **జిల్లా కోఆర్డినేటర్ మడక మధు**



**మహదేవపూర్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో విద్యార్థులు ఆన్లైన్ పరీక్షలో పాల్గొని బహుమతిని సాధించాలని జిల్లా కోఆర్డినేటర్, మహాదేవపూర్ జెడ్పి హై స్కూల్ ఉపాధ్యాయులు, మడక మధు తమ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వివిఎం) ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతుతో తెలంగాణ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకోవాలని 6 తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులు ఆన్లైన్ పరీక్షలు పాల్గొనాలని ఇది నెలకు 2000 స్కాలర్షిప్, 25 వేల నగదు బహుమతిని సాధించే అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుందని సెప్టెంబర్ 30-09 2025 ,లోపు 200 ,రుసుముతో ఆన్లైన్ వెబ్సైట్ కి దరఖాస్తు చేసుకోవాలని వివరాల కొరకు జిల్లా కోఆర్డినేటర్ మడక మధు సంప్రదించగలరు.

# విద్యార్థిని వేధింపుల ఆరోపణలపై కేఎంసీలో విచారణ

**వరంగల్ (జనంసాక్షి) :** కాకతీయ మెడికల్ కళాశాలలో విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓ పీజీ విద్యార్థినిపై వేధింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఆసిస్టెంట్ ప్రొఫెసర్‌పై అంతర్గత విచారణ జరుగుతున్న విషయం ఒక్కసారిగా బయటికి రావడంతో కాకతీయ మెడికల్ కళాశాల మరో మారు వార్తల్లో నిలిచింది. ర్యాగింగ్ కారణంగా డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మరువక ముందే ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ తనను తన తోటి విద్యార్థుల ముందు అసభ్యకరంగా అభివర్ణిస్తూ, వేధింపులకు పాల్పడుతున్నాడని సైకియాట్రి పీజీ విద్యార్థిని కేఎంసీ ప్రిన్స్‌పాల్‌కు ఫిర్యాదు చేయడం తీవ్ర చర్చకు దారితీసింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిన విచారణ చేపట్టి, నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. విచారణ నిమిత్తం సమావేశమైన ముగ్గురు మహిళా ప్రొఫెసర్లు, ఇద్దరు ప్రొఫెసర్ల కమిటీ సభ్యులు మూడు రోజుల క్రితం బాధిత యువతితో పాటుగా సైకియాట్రి విభాగం పీజీ విద్యార్థులను ప్రాథమికంగా విచారించింది.